REGD. NO. M. 3152 వెల 3 అణాలు ESTD 1930.

జమీన్ రైతు

THE ZAMIN RYOT, NELLORE

సంపుటి — 24
సంచిక — 16
★
11—4—52
శుక్రవారం

వ్యవస్థాపక ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

కాంగ్రెస్‌కొక్క సీటూరానివిశాఖకు మంత్రిత్వం!

ప్రథమపర్యాయంగా ఒకేజిల్లాకు రెండు మంత్రిత్వాలు!!

(మా రాజకీయ పరిశీలకుడు)

ప్రజాతంత్ర ఐక్యసంఘటన పేరుతో మద్రాసు మంత్రివర్గనిర్మాణంపట్ల కమ్యూనిస్టులు కంటు పడిన కలలన్నీ కల్లలై పోయాయి.

యం. డి. యఫ్. కంటే కాంగ్రెసుకు బలం తక్కువని, దానివల్ల కాంగ్రెసుమంత్రివర్గాన్ని ఏర్పరచడం ప్రజాస్వామ్యవిరుద్ధమని ఒక రెండు నెలలు; కౌన్సిల్ సభ్యుడుగా రాజాజీ నామినేషన్ చెల్లదని ఒక ఉంటి కాలు అడ్డుపెట్టి, రాజాజీ మంత్రివర్గం నిర్మాణం గాకుండాచేయా లని కమ్యూనిస్టులు ఎత్తిన ఎత్తులన్నీ భగ్నమైనాయి; చివరకు ఆశాభంగం మాత్రం కలిగింది.

వారం రోజులు కాలవ్యవధి తీసుకున్నా, రాజాజీ చివరకు మంత్రివర్గాన్ని నిర్మించగలిగాడు. మంత్రివర్గంలోని 15 మంది సభ్యులలో అయిదుమంది తెలుగువారున్నారు. పాతమంత్రివర్గంనుండి ఒక్క ఏ. బి. షెట్టిగారుమాత్రం తీసుకోబడ్డారు. రాజాజీ, ఏ. బి. షెట్టి తప్ప తక్కినవారుముగ్గురూ మంత్రిత్వానికి క్రొత్తవారే.

ఇదిగాక రాజాజీ మంత్రివర్గంలోని విశేషం 15 మందిలో 8 మంది లాయర్లు గావడం!

దాని మంత్రివర్గంలో ప్రజలకు సన్నిహితంగా వున్నవారు, ప్రజలలో ఎక్కువ పలుకుబడిగలవారు ఎక్కువమంది లేకపోవడం నిరాశకంగాదా ఒకపద్ధతిని జరుగకపోవడం లోపమనే చెప్పవలసివుంటుంది.

మొత్తం మంత్రివర్గంతో కొందరు స్వతంత్రులు, కామన్‌వీల్ పార్టీవారు ఇప్పటివరకు సహకరించుటకు అంగీకరించారు. ఇందులో కామన్‌వీల్ పార్టీ నాయకుడు మంత్రిగాకూడా తీసుకోబడ్డాడు ఇక తమిళనాడు క్రమశీవుల పార్టీ వైఖరికూడా కొంతవరకు బయటపడవచ్చు బహుశా వారుకూడా రాజాజీ మంత్రివర్గాన్ని బలపరచగలరనే విశ్వసించబడుతున్నది.

రాజాజీ మంత్రివర్గం బలంగా నిర్మింపబడడానికి, కాంగ్రెసు మంత్రివర్గంతో కాంగ్రెసేతరులు సహకరించడానికి దారితీసిన కృషికార్ లోక్‌పార్టీ విశేషవంతమైన వైఖరి మొదటినుండి నియంతృత్వ మార్గానవారు కమ్యూనిస్టులకు ప్రతిగా అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఏకమై, ప్రజాస్వామ్య పరిరక్షణకు పూనుకోవాలని రంగాగారు, కృషికార్ లోక్‌పార్టీ దృఢమైనవైఖరి అవలంబించినందువల్ల, కమ్యూనిస్టులకు సులభంగా తగినంత బలం చేకూరలేదు; నేడు రాజాజీ మంత్రివర్గం ఏర్పడుటకుగాని, బలపడుటకుగాని రంగాగారి వైఖరే కారణమంటే అతిశయోక్తి గాదు.

అదినుండి మేము తెలుపుతున్నట్టు మిశ్రమ మంత్రివర్గాన్ని యేర్పాటుచేసివుంటే యెంతో బాగుండేది. మంత్రివర్గం మరింత సుస్థిరంగా నిలబడేదిగాక, ప్రజాభిప్రాయాన్ని కూడా యెక్కువగా యేకగ్రీవముగా అవకాశముండేది. కాని కాంగ్రెసువారికిలను అనోని

రూల్ సభ్యులక్రింద చేర్చుకొనటకు ఉద్దేశ పడ్డప్పుడు, ఇక మిశ్రమ మంత్రివర్గస్థాపనకు కాంగ్రెస్‌నాయకులకు గాని, రాజాజీకి గాని యే లాటి అపేక్షణ గాని యెందుకుండవలెనో! దురూహ్యం. కాంగ్రెసేతరులను చేర్చుకొన్న ప్పుడు సాంకేతికంగా చూస్తే మిశ్రమ మంత్రివర్గం కాకపోవచ్చునుగాని, సామాన్యముగ దాన్ని కాంగ్రెసుమంత్రివర్గ మనలేముగదా!

ఏమైనా లోక్‌పార్టీ చాల విజ్ఞతను ప్రదర్శించిన దనవలసివుంది. రంగాగారంటే గిట్టని కొందరు, ఆయనవుద్దేశ్యాన్ని అర్థంచేసుకోకుండా, ఆయన అవకాశవాదని, పదవీ వ్యామోహపరుడని మరేదో ప్రచారంచేశారు. కాని మంత్రివర్గనిర్మాణంపట్ల లోక్‌పార్టీ అవలంబించిన వైఖరే వారికి జవాబుచెప్తుంది లోక్‌పార్టీ పదవులకొరకు కాంగ్రెసుతో సహకరించదలచలేదని, కేవలం ప్రజాస్వామ్యానికి ప్రబల శత్రువులైన కమ్యూనిస్టులకు అవకాశంలేకుండాచేయడమే వారి వుద్దేశ్యమని ఈనాడు అందరూ అర్థంచేసుకోగలరు.

మిశ్రమమంత్రివర్గం ఏర్పడకపోవడంవల్ల కలుగగల నష్టాన్ని తర్వాత చూడగలరు. ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకు సర్కార్ జిల్లాలకు ఇచ్చిన రెండుమంత్రిత్వాలుగాని, రాయలసీమకిచ్చిన మూడు పదవులుగాని ప్రజలకెంత తృప్తినివ్వగలవో, ఆ మంత్రులు ఎంతవరకు ప్రజాభిప్రాయాన్ని మారగొనగలరో చూడవలసివుంది. కాని, మున్ముందు ఆంధ్రదేశంలో కమ్యూనిస్టులు ఆంధ్రరాష్ట్రోద్యమమని, మరెన్నో సృష్టించి ఆరాచకం లేవదీయగల ప్రమాదం లేకపోలేదు. అలాటి పరిస్థితులను ఎదుర్కొనగల పలుకుబడి, శక్తివుండేవారిని



మంత్రులుగా నియమిస్తే బాగుండేది. అందువల్ల మిశ్రమమంత్రివర్గమైతే అందరి సహకారము, సామర్థ్యము మంత్రివర్గానికి లభించి, ఏలాటి విషమపరిస్థితులనైనా ఎదుర్కొనటకు వీలుండేది. కాని అలాటి వుద్దేశ్యము కలుగకపోవడం విచారకరం.

పోనీ యిచ్చినవరకైనా ఒకపద్ధతిలో జరిగిందాఅంటే అదీలేదు. ఆంధ్రదేశంలోని ఆయా జిల్లాలో కాంగ్రెస్‌కువచ్చిన స్థానాల లెక్క చూడండి.

జిల్లా	మొత్తం స్థానాలు	కాంగ్రెస్‌కు వచ్చినవి
శ్రీకాకుళం	15	5
విశాఖపట్టణం	14	-
తూ. గోదావరి	16	4
ప. గోదావరి	12	2
కృష్ణా	12	2
గుంటూరు	18	3
నెల్లూరు	13	6
చిత్తూరు	12	7
కడప	8	3
కర్నూలు	8	3
అనంతపురం	9	4
బళ్లారి	8	5

పై లెక్కనుబట్టి కాంగ్రెస్ పూర్తిగా ఓడిపోయిన విశాఖజిల్లాకు ఒక్క సీటు, మూడుస్థానాలువచ్చిన కర్నూలుకు రెండుసీట్లు యివ్వడం; పగాటికైనా సంపాదించిన చిత్తూరును, ఇతరజిల్లాలకన్నా ఎక్కువగా వచ్చిన నెల్లూరును విస్మరించడం జరిగింది. కృష్ణాజిల్లాకు గాని, గుంటూరుజిల్లాకుగాని ఒక మంత్రిత్వం వుండుట అవసరం. కాని ఒకేచోట, ఒకే జిల్లాకు రెండుమంత్రిత్వాలు యిచ్చేబదులు, ఆ యిచ్చిన అయిదింటిని ముఖ్యజిల్లాలకైనా ఇవ్వ

● రెండవ పేజీలో

మన మంత్రులు

● రాజాజీ: 73 సంవత్సరాల వయస్సు. రెండవతూరి మద్రాసు ప్రధానత్వం. గత ర్నరుగా, కేంద్రమంత్రిగా, గవర్నర్ జనరల్ గా పనిచేశారు. స్వంతజిల్లా సేలం. 1937 మంత్రివర్గంలో ఆర్థిక, పోలీసుశాఖ లను నిర్వహించారు ఇప్పుడు ఒబ్లిక్, పోలీసు శాఖలను నిర్వహిస్తారు

● ఏ. బి. షెట్టి: 1937 నుండి ఈనాటి వరకు కాంగ్రెసు మంత్రివర్గంలో పనిచేస్తున్న వ్యక్తి. 1937 రాజాజీ మంత్రివర్గములో పార్లమెంటరీ సెక్రటరీగా, 1945 నుండి మంత్రిగా పనిచేస్తున్నాడు. దక్షిణ కన్నడదేశం. వయస్సు 62.

● సి. సుబ్రహ్మణ్యం: కోయంబత్తూరు అడ్వొకేటు. కాంగ్రెసువాది రెండుసార్లు కైలుకు వెళ్లారు. ఇదివరలు పార్లమెంటు సభ్యుడు. మొన్నటి ఎన్నికలలో శాసన సభకు ఎన్నికైనారు

● కె. వెంకటస్వామినాయుడు: లాయరు. మద్రాసు మాజీ మేయరు. కౌన్సిలు డిప్యూటీ నాయకుడుగావున్నారు. తెలుగు వారు వయస్సు 54. శాసనసభకు మద్రాసునుండి ఎన్నికైనారు.

● డాక్టర్ యం. వి. కృష్ణరావు: పాత కాంగ్రెసువాది. ప్రఖ్యాత డాక్టరు. సెనెట్ సభ్యుడు. గ్రాడ్యుయేట్సు సీటునుండి కౌన్సిలుకు ఎన్నికయారు.

● వి. సి. పళనిస్వామిగౌండర్: కోయంబత్తూరు శాసనసభ్యుడు కోయంబత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు. రెండు సార్లు జైలుశిక్షననుభవించారు. పెద్ద భూస్వామి. వయస్సు 63, మద్యనిషేధకార్య.

● డాక్టరు యం. కృష్ణారావు: ప్రజాశంసాలనిపొందినవ్యక్తి. పాథలజీ డాక్టరు. మాజీ మేయరు. వయస్సు 52. పరిశ్రమలు, కూటాను రవాణాశాఖలు.

● ఎన్. శంకరరెడ్డి: కర్నూలు కాంగ్రెస్ సభ్య నియోజకవర్గంలో జనరల్ స్థానానికి ఎన్నికయ్యారు. పాత కాంగ్రెసువాది. పద వులో ప్రకాశంగారి అనుచరుడు. స్థానిక స్వపరిపాలనశాఖ.

● యం. ఏ. మాణిక్యవేలునాయకర్: కాంగ్రెసేతరులైన మంత్రి. కామన్‌వీల్ పార్టీ నాయకుడు. న్యాయశాఖ రెవిన్యూ శాఖ.

● రెండవ పేజీలో

చిత్రజగత్

మల్హార్

ఎడిటింగ్ అంటే ఏమిటి?

చిత్రానికి సంబంధించిన డైలాగ్సు అన్నీ వ్రాయటమైన తర్వాత - సాధారణంగా 'సెట్స్' మీదకి వెడతారు. ఏ సన్నివేశాన్ని 'షూట్' చేస్తారో, దానికి తగినవాతావరణాన్ని సృష్టించిన ప్రదేశమే 'సెట్' అన్నమాట. ఈ "సెట్స్"ని ఆర్టుడైరెక్టరు డిజైను ప్రకారము స్టూడియోలు నిర్మించి పెడతాయి. ఏ సన్నివేశాన్ని, డైరక్టరు "టేక్" చేస్తాడో - దానికి కావలసిన 'షూటింగుస్క్రిప్టు'ని కూడా సిద్ధం చేసుకుంటాడు. హీరోయిన్ ఒక ప్రత్యేకమైన డైలాగుని చెప్పేటప్పుడు తియ్యబోయే "షాట్" ఉండవలసింది, అది క్లోజ్ షాటో, మిడ్ లాంగ్ షాటో, లాంగ్ షాటో నిర్ణయించి వ్రాసుకుంటారు. మొదట ఎక్కడ కెమేరా ఉంచాలో - మెల్లా 'షాట్'ని తియ్యాలో, షూటింగుస్క్రిప్టులో వివరముగా వ్రాసుకుంటారు. అలా "షాట్స్" డివిజన్ ప్రకారము ఒకదానితర్వాత ఒకటిగా వరుసగా 'టేక్' చేస్తారు. ఒకేషాట్‌ని - కెమేరా యొక్క వివిధ కోణా

● తరువాయి 7-వ పేజీలో



'పాలేరు' చిత్రంలో ఒకసన్నివేశం.

అశోక్‌కుమార్‌కు ఒకేసారి 24 కాంట్రాక్టులు!

హీరో అశోకకుమార్, నటించినన్ని చిత్రాల్ని - భారతదేశంలో మరే నటుడూ నటించలేదు. అతనిలా వివిధపాత్రల్లో ప్రశంసాపాత్రంగా జీవించినవాళ్లుకూడా ఇంతవరకూ లేరు. ఈమధ్య ఒకసారి రెండుడజన్ల కాంట్రాక్టులతను 'సైన్' చేశాడట!

మరొక నెల్లూరు ఫిలింకంపెనీ

తెలుగులోకి 'డబ్' చెయ్యబోతున్నారు. ఈ చిత్రంలో త్యాగరాజభాగవతార్, టి. ఆర్. రాజకుమారి, టి. యస్. సరోజ, కె. కె. పరమ్వతి, యన్. ఎస్. కృష్ణన్, టి. ఏ. మధురం లలిత, పద్మిని మొదలైనవారు నటించారు. ఈ చిత్రంలో త్యాగరాజభాగవతార్ సంగీతం ఓ హైలైట్ అట!

● నెల్లూరు మండలీయులచే క్రొత్తగా ఒక సినిమాసంస్థ ప్రారంభించబడింది. సంస్థకు నామకరణం జరుగలేదుగాని, డైరక్టరునిర్ణయం, ఇతర వగైరాల కార్యక్రమమంతా జరిగిపోయినది. ప్రఖ్యాత దర్శకుడు కె. వి. రెడ్డిగారి డైరక్షన్‌లో ఒక చక్కని సాంఘికం నిర్మిస్తారట. ప్రొడ్యూసర్లు ఆర్. వి. బి. కృష్ణారెడ్డి, బెజవాడ అదెయ్య ప్రభృతులు. చిత్రనిర్మాణం జూలైలో ప్రారంభమయి, సంక్రాంతికి విడుదల కావచ్చు. మంచి టేస్ట్ మెంటును ఏర్పాటు చేసుకొని, విజయం పొందమని మా సలహా.

● వినోదావారి తృతీయ చిత్రం, "దేవదాసు" తెలుగు, తమిళభాషల్లో నిర్మించబడుతోంది. ఇందులో సావిత్రి ప్రధానభూమిక నిర్వహిస్తోంది. వేదాంతంవారి దర్శకత్వం. ఈ చిత్రంలో జానకి నటిస్తోందన్న వార్త అబద్ధం.

● "ఆంధియాన్" చిత్రం బొంబాయిలో తొందరగా నిర్మించబడుతోంది. కొన్ని 'రషస్'ని

తాజాకలం

● నాట్యరంగంలో గణనీయమైన పేరు ప్రఖ్యాతుల్ని సంపాదించుకొని - చిత్రరంగంలోకి అడుగుపెట్టి, నటనా సామర్థ్యంతో ఈ

'జాలీజమ్స్' - ఒకక్రొత్తసంస్థ

నాటికే ప్రేక్షకుల మన్ననల్ని అందుకొంటూన్న శివరావు, సి. యస్. ఆంజనేయులు యిద్దరూ కలిసి - "జాలీ జమ్స్ లిమిటెడ్" అనే క్రొత్త సంస్థని నిర్మించడానికి ఏర్పాట్లను పూర్తిచేస్తున్నారు. ఈ లిమిటెడ్ ప్రొడక్షన్ కంపెనీ, ప్రేక్షకులయొక్క, థియేటర్ యజమానులయొక్క పేర్లతోను, అదరాభిమానాలతోనుకూడా పొందుతుంది. పిరతియ్యబోయే ప్రథమ చిత్రం - లేక సాంఘికపరిస్థితుల్లో వుత్పత్తమైన పరిణామాన్ని తీసుకవచ్చి, ఉత్కృష్టసందేశాన్నందించే ఉజ్వల సాంఘికం.

● వై. వి. రావు దర్శకత్వంకింద తయారయి బాగా చలామణీఅయిన 'తాసిల్దార్' చిత్రాన్ని - హిందీలోకి డబ్ చెయ్యడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉత్తర భారతదేశంలో యీచిత్రం విడుదల



'అదృష్టులుకు' లో ఒక హాస్య సన్నివేశం. కనకం... నల్ల రామమూర్తి

హిందీలో "తాసిల్దార్"

అయినతర్వాత ఆంధ్రా రొమేంటిక్ హీరో నారాయణరావుకి మంచి భావ్యులు కొరుతాయని పాండీబజార్ సినిమా కబుర్లు ఎంతో ఆశిస్తున్నాయి.

● నాగూర్ పిక్చర్స్ ప్రొడక్షన్సువారు తమిళంలో తయారుచేసిన "ఆపూర్వ..."ని

చూసినవాళ్లు - ఆచిత్రం ఇటు 'క్లాస్'ని, అటు 'మాస్'నికూడా మెప్పించి తీరుతుందన్న భావాన్ని వెలిబుచ్చుతున్నారు. పిల్లలకీ, పెద్దలకీ, మగవాళ్లకీ, ఆడవాళ్లకీకూడా మంచి ఎంటర్‌టెయిన్‌మెంట్‌ని యిచ్చే సన్ని

● తరువాయి 7వ పేజీలో



TWO FURROW PLOUGH : A general purpose implement for ploughing


More Food at Less Cost WITH The Ferguson System

ఉచితము
● ట్రాక్టర్ ప్రదర్శనం మీ పొలంలో
● అవసరమైన సలహా మీ పొలంలో
● ప్రతి అనుమానం మరమ్మత్తులు మీ పొలంలో

ఇంకా
● మీ పొలంలో ప్రతి పనికి కావలసిన పనిముట్లు సంవత్సరం పొడవునా దొరుకుతవి
● మీకు కావలసిన స్పేరుపార్టులు మీదగ్గరలోనే సులభంగా లభ్యమౌతాయి

ఆఖరిమాట
● ఆదర్శయుతముగ ఉత్తమమైనది, తక్కువ ధర, తక్కువ ఖర్చుతో వ్యవసాయము

వెలకిరు.! 7300/-



గట్టి పండ్లుగల నాగేలు



అతి వేగముగా విత్తనములు చల్లు యంత్రము.

డీలర్లు:- కమానీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, సాగర్‌మేన్షన్, జోన్సుస్ట్రీట్, బ్రాడ్వే, మద్రాసు, 1.
అరుణ ఆటో మొబైల్స్, 103, అలెగ్జాండ్రారోడ్, సికిందరాబాదు (దక్కన్).

KAMANI ENGINEERING CORPORATION, LIMITED.
KAMANI CHAMBERS, NICOL ROAD, BALLARD ESTATE, BOMBAY.

లోకాభిరామాయణం

● చుండి జగన్నాథం ●

కాశ్మీర్ మన్నదన్న రాష్ట్రాలలో ఆమాత్రం చేత లేదంటే, రాజ్యాంగ సూత్రాలు కేటు సంఘాన్ని పెనక్కి నడిపించడం అసంభవం కాదు.

జమీందారీ - జాగీర్దారీ విధానాలన్నిటినీ రద్దుచేయాలి తప్పదని ఇష్యాగోలులాటికి అనుకుంటూ శేవున్నాం అంతా. ఇప్పటికింకా కేరంలో అనేకప్రాంతాలలో ఆ కార్యక్రమం ఆరంభమే కాలేదు.

హైదరాబాద్‌లో జాగీర్దారీని రద్దుచేశారు. గాని, భూస్వామి విధానాన్ని సంస్కరించడములో అవకతవకలు, ఆలస్యం అన్నీ జరగడం వల్ల కమ్యూనిస్టు సమస్య ఒకటి తలఎత్తనగా మనగా కల్పిపడినది. వివేకవంతమైన షేక్ అబ్దుల్లా భూమిసమస్యను పరిష్కరించడంలో అసాధారణమైన ప్రజ్ఞను వెల్లడించెను. గనుక కమ్యూనిస్టు సమస్య లేకపోయింది. ఈ మధ్య కమ్యూనిస్టులు (ప్రజాపరిషద్ వారు) అల్లరి చేసినప్పుడు, కమ్యూనిస్టులుకూడా కొంచెం గడబిడ చేయగానే కాశ్మీర్ ప్రభుత్వం వెంటనే పరిస్థితిని అదుపులోకి తేగలిగింది. అందుకు కారణం జనాభాలో అత్యధిక సంఖ్యాకులైన రైతాంగం ప్రభుత్వాన్ని బలపరచి వుండడమే.

మళ్ళీ తెలంగాణాలో చూడండి. అక్కడ ప్రజలసమస్యలను పరిష్కరించేటందుకు పెద్దయెత్తున ప్రయత్నం జరగని కారణాన, ప్రజలను ఆకర్షించేసత్యవిధానం కొరవడిన కారణాన, కమ్యూనిస్టుల ఆర్భాటం వుండనే వున్నది.

ఆసియాలో, అశాంతి, అసంతృప్తి, కమ్యూనిస్టుపార్టీ వెంటవెంటనే వుంటూవున్నవి. ఆ పార్టీకి జాతీయమైన జవాబ్దారీ లేనందున, అశాంతి అధికమై ఆ పార్టీకి అదను చిక్కితే, కల్లోలం తప్పదు. అందువల్ల ముందు కమ్యూనిస్టు పార్టీని అణచి, శాంతినెలకొల్పి, పిదప సమస్యలను పరిష్కారం చేద్దామనే ధోరణి ప్రమాదకరం. అట్టి అపాయమును ముందుగానే గుర్తించినవాడై షేక్ అబ్దుల్లా ప్రవర్తించినాడు.

అందువల్ల కాశ్మీర్ ప్రభుత్వాన్ని ఎదిరించేవారు భూస్వాములొక్కరేనవారు.

భూస్వామికి నష్టపరిహారం ఇయ్యకనే రైతులకు పొలములు ఇప్పించడం పనిచేనా? అని కొందరు అడుగుతున్నారు. అసలు పొలం రైతుది. దున్నేవానికి పొలం. దున్నేవానిది పొలం. కనుకనే 'నీవు చేర్చిన విద్యయే నీరజాక్ష' అని కాశ్మీర్ రైతుపొలం రైతుకిచ్చింది. భూస్వామికి రైతుకవసరమైన పొలం సేద్యానికి వుంటుంది. అతడి జీవనాధారానికి లోటుండదు. పైగా ఇంతకాలం రైతును పీడించి, భూస్వామి సుఖపడినదంతా చెల్లితే, పరిహారం ఎక్కడైపోయింది. రైతుకే ముట్టచెప్పవలసివస్తుందేమో!

మనదేశంలో మరొక రాష్ట్రం, ముఖ్యంగా హైదరాబాదు కాశ్మీరును అనుకరించదే మంచిది.

పెనకటికి ఎవరో అన్నారట: మహారాజాను హైదరాబాదుకు పంపించి, నైజామును కాశ్మీరుకు తెచ్చిస్తే, రెండు రాష్ట్రాల సమస్యలూ తీరిపోగలవని, ఆనాడు నిజం అంతే కావచ్చునన్నట్లుండెను. నేటి సమస్యలు అంత సరళంగా పరిష్కరించ వీలుకావు. నేడు కాశ్మీరునే హైదరాబాదు పూర్తిగా అనుకరించడంలేదు.

కాశ్మీర్, హైదరాబాదులకుగల ఒక భేదం ఈ వరకే అస్పష్టమైపోయింది. హైదరాబాద్‌లో జాగీర్దారులు, భూస్వాముల కత్తరలేదు. కాశ్మీరులో రెండూ మిళితమై వున్నందువల్ల ఒక్కదెబ్బకే రెండు పక్షులు క్రిందపడినవి.

ఇతర రాష్ట్రాలకు కాశ్మీర్ వంటి ధైర్యం కావలెనంటే, రాజాజీ ప్రబోధించిన గుణశీలం చాలా అవసరం.

★

రాజాజీ ప్రధానమంత్రి ప్రకాశం అయినను ఎవరు పరిపాలించే పార్టీని చక్కగా నడిపించే బాధ్యతను ఒకరు, ఎదిరించే పక్షాన్ని జవాబ్దారీతో నడిపించే బాధ్యతను మరొకరు వహించడంలో కృతకృత్యులైతే, రాష్ట్రానికి ఇంకా మంచి రోజులున్నవనే మనం ఆశించవచ్చును.

అసలు ఆరంభంలో నాయకులంతా మంత్రులుగాక, కొందరు అధికారం స్వీకరించి మరి కొందరు ప్రజల అవసరాలను కృపలానివలె పెల్ల డించేటందుకు కృషి చేసివుంటే, మనదేశచరిత్ర మరొకవిధంగా వుండేది. పరిపాలన కాకలుదీరినవారు; ఎదిరించే పక్షాలు పక్కని నీ పరిస్థితి వుండేది.

ఇప్పుడంతా శంకర టింకరైంది. ఆఖరుస్థితి లోకి వచ్చాం. ఇదైనా ఇంతవరకూ మన అదృష్టమే. చూదాం పర్యవసానం.

★

వచ్చే ఇరు రాబోవు అమెరికా ప్రెసిడెంటు ఎవరన్నట్లు?

ట్రూమన్ తప్పుకుంటున్నాడుగనుక అన్నరాలా వినిపిస్తోంది ఈయనకు మద్దుపేరు ఐక్, ఐక్.

ఐక్ మిలిటరీ వర్గాలలో అఖండుడు అని ప్రతీతి. అట్లాంటిక్ రక్షణశక్తి నిర్మాణం ఆయన భుజాలపైనున్నాడుగనక పెంటరానిది, ఇంగ్లండు - ఇంగ్లండూ వచ్చే అధ్యక్షుడు కాదంటారు.

ఏమైనప్పటికీ ఐక్ శాంతిసేనాని అనే కీర్తిని పొందివున్నాడు. యుద్ధం విధిలేక చేసేవాడేగాని యుద్ధం కావాలని ఉబలాటంగల మనిషి కాదట.

ఇటువంటివాడు అమెరికా అధ్యక్షుడుగా తెరమీదికి రావడం కొంతనయం.

★

స్టాలిన్ కూడా యుద్ధం దరిదాపులో ఎక్కడా లేదనే అభిప్రాయం గట్టిగావున్నట్లు కొంతకాలం అమెరికన్ పత్రికా రచయితలకు, తన మాటలద్వారా తెలియజేశాడు.

ఇంకా ఏం? స్టాలిన్‌కూడనన్న, ఐక్ కాబట్టి యుద్ధం రాదన్నా? మరి మనం ఎందుకు ఆశించనక్కర్లేదు.

మరి ఆయుధాలను పేర్చడం, విజ్ఞానాలు సాగించడం ఉధృతంగా సాధారణమైపోవడమెందుకో, ఇదెందుకు?

శాంతికోసం రెండూ పెద్దరాజ్యాలైతే ఒకదానిని మరొకటి మించవలెనా?

క్రిమిప్రయోగం మీద రాదపూర్వకం, ఆటంబాంబును, విషవాయువును ప్రయోగించకపోవాలని అమెరికా మిలిటరీ శక్తులకు ప్రపంచశాంతి మహాసభలకు లోపల ఒడంబడిక జరిగిందని వింటున్నా మేమా! అని పెకింగ్, మాస్కో రేడియోలలో ప్రకటనలు వెల్లడించవి.

క్రిమిప్రయోగం ఫిర్యాదును రెడ్‌క్రాస్‌వారి చేత విచారించనీయండి అని అమెరికన్లు అంటే, ప్రపంచ వ్యాధివ్యాపకపద్ధతి అనే సంస్థ ప్రతినిధుల చేత విచారణ చేయిస్తేనో? అన్నారు రష్యన్లు. ఇందులో చిదంబర రహస్యం: రెడ్‌క్రాస్ ఆంగ్లో - అమెరికన్ పక్షపాతం వహిస్తుందని రష్యన్ల అనుమానం. రెండవ సంస్థ రష్యన్ల సృష్టి గాని ఆంగ్లో అమెరికనుల పకేలుగా.

పల్లెటూళ్లు

కనిగిరిపట్టణంలో త్రాగునీటికి ప్రజల అగచాట్లు

త్రాగుటకు మంచినీళ్లు దొరకక కనిగిరిలోని పరిస్థితి ఎవాళా తిరకటపాలుపడిపోతున్నారు. అన్ని బావులూ ఎండిపోయాయి! మిగులిన ఇంటిలోవుండే బావిలో కొద్దిగా వూటాయి గాని, లక్కెట్ కూడా మునగదు. ఈనీటి ఎద్ద డినిదాన్ని అంకోలేక గావించుటకు ఒక కమిటీ కూడా ఏర్పడింది. ప్రజలు కలసి వెళ్లుతున్నారని, అధికార్లకు, మంత్రులకు ఈ పరిస్థితుల తీవ్రతనుగూర్చి ఎన్నిసార్లు తెలియజేసినా ఏ చర్య జరుగలేదని, కనీసం పెంటనే లారీలనైనా పెట్టి నీరు సరఫరాచేయుటకు వారిలాపాదూ అనుకూడా తప్పదని మాకేలి కొందరుగారు టెలిగ్రాములద్వారా తెలియజేస్తున్నారు.

ఏప్రిల్ మొదట్లోనే పరిస్థితి ఇంత అంతో కనికరంగావుంటే, ఇక నెలలో మరింత క్లిష్టంగా వుండబోతుందో భావించలేము. అందువల్ల పాతబావులు పూడికతీయించ మేంగాక ట్యూబ్ వెల్సుత్రవ్వి కనిగిరిప్రజల దాహంతో అల్లాడకుండా కాపాడవలసివుంది. జిల్లాకలెక్టరు ఈపరిస్థితులను స్వయంగా చూచి, తక్షణం తగిన ఏర్పాట్లు గావించవలసివున్నది.

* * *

గూడలి అగ్నిప్రమాదం

5 తేది మధ్యాహ్నం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని సూడూరుతాలూకా గూడలి గ్రామ అరుంధతీయుల పాలెంలో 20 ఇళ్లు పరశురామప్రీతి అయినవి. నీరు స్వయంగా సూడూరుపోయి, నెల్లూరు ఫైర్‌సర్వీస్‌వారికి ఫోనుచేయగా రెండుమూడుగంటలలో వస్తామని, అవసరమైతే మద్రాసునుంచి తెప్పించి యిస్తామని చెప్పిరి. సాయంకాలానికి మద్రాసు నుండివచ్చిన ఇంజను, నిల్వవున్న నిప్పు ఆర్పింది. వ్యాపారమునకు తెచ్చుకున్న ధర్మములు, పాలికేసి తెచ్చుకున్న గింజలు, బట్టలు అన్నీ కాలిపోయాయి. ముప్పయి కుటుంబాలు వారు, గుడ్డ, తలదాచుకొనుటకు నీడలేక అల్లాడుతున్నారు. ప్రభుత్వం శ్రద్ధతీసుకొని తాటిమానులు, ఆహ సహాయమును వుచితముగా యిప్పించుటవసరం.

ఎండలు మండిపోతున్నాయి. అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగేకాలం ఇది. అందువల్ల ప్రభుత్వం ప్రతి డివిజనుకు కనీసం ఒక అగ్ని మాపకదళాన్ని వుంచడం అవసరం.

—నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి

● కొరవ 6 పేజీలో

కామినియా నూనె (రిజిస్టర్డు)

శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె



చుండ్రును రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లబరచు - వెంట్రుకల పెంపకమును గట్టిపరచును - శిరోజములకు అందమును - కాంతిని కలిగించును. ... ఘనముగా కలదు. మనసుకు ... సంతృప్తికరమును.



ఓటో దిల్ బహార్ [రిజిస్టర్డు]

ఆకర్షణీయమును ప్రాణాను రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

శ్రేష్ఠమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGTS:-Anglo-Indian Drug & Chemical Co., BOMBAY.

జమీన్ రైతు

11—4—1952 :: శుక్రవారము
శ్రీ నందన, చైత్ర బహుళ విదియ

రాజాజీ మంత్రివర్గం

రాజాజీ మంత్రివర్గానికి మా స్వాగతం.

మంత్రివర్గం చెల్లా ప్రకటించిన తర్వాత రాజకీయ వర్గాలలో ఏకగ్రీవంగా కలిగిన అభిప్రాయం "బలమైన మంత్రివర్గం కాదని"

మంత్రులు ప్రజల మద్దతు గల వారు కాకపోయినా, పరిపాలనానుభవం ఉన్నవారు లేకపోయినా, అందరూ విద్యాధికులూ, రాజకీయ రంగంలో వుండినవారు కాబట్టి, వారికి రాజాజీ నాయకత్వం లభించింది. కాబట్టి పరిపాలన సమర్థనీయంగా వుండగలదని మనం చెయ్యగా చెప్పవచ్చును.

కాని మంత్రివర్గంలో జమీందార్లకు, మిరాసీదార్లకు కూడా స్థానం లభించింది. కమ్యూనిస్టు వుపద్రవం ముంచుకొస్తున్న ఈ సమయంలో, ఎంతో అభివృద్ధికర కార్యక్రమాన్ని, ప్రగతిశీల విధానాలు అమలుపరచి ప్రజలను మెప్పించవలసిన ఈ రోజులలో వారి ప్రాతినిధ్యం ఎంతవరకు ఆమోదనీయం అనే అనుమానం వుండడం సహజం.

రాజగోపాలాచారిగారు కేవలం పరిపాలనా సామర్థ్యాన్నే దృష్టిలో పెట్టుకొనక, అభ్యుదయకర సంస్కరణలను సైతం అమలుపరచి ప్రజాభిమానాన్ని పొందగలరని, ప్రభుత్వం సుస్థిరంగా సాగుటకు కట్టుదిట్టాలు చేయవలసిందిగా కోరుతున్నాం.

అన్ని పార్టీలవారు రాజాజీ మంత్రివర్గాన్ని బలపరచి రాష్ట్రం అరాజకం పాలుగాకుండా చూడవలెనని విజ్ఞప్తి చేస్తున్నాం.

మన మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

● యన్. బి. పి. పట్టాభిరామారావు: కపిలేశ్వరపురం జమీందారు. కాంగ్రెసు అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికయ్యారు. తూర్పుగోదావరి జిల్లా. గ్రామసముద్ధరణ, కమర్షియల్ టాక్సు, మెడికల్ ప్రాంతాల శాఖలు.

● డి. సంజీవయ్య: కర్నూలు హరిజన స్థానానికి శంకరరెడ్డిగారితో పాటు ఎన్నికయ్యారు. (క్రొత్త కాంగ్రెసువారి 1950 - లో చేరారు) లాయరు. సహకార, గృహనిర్మాణ శాఖలు. వయస్సు 30 సం॥రాలు మాత్రం.

● డాక్టర్ ఆర్. నాగప్పగౌడ్: బళ్ళారి శాసనసభ్యుడు. జిల్లా బోర్డు అధ్యక్షుడుగా, హాస్పిటల్ మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేశారు. వైద్యం, అటవీశాఖలు.

● రాజా శ్రీ షణ్ముఖరాజేశ్వర సేతుపతి: రామనాథపురం కాంగ్రెసు శాసనసభ్యుడు. రామనాడ్ రాజా. ఆర్దెల కంట్రోలు శాఖ.

● కె.పి. కుట్టికృష్ణనాయర్: అడ్వకేటు. కాలికట్ మునిసిపల్ ఛైర్మన్‌గా వున్నారు. కాంగ్రెస్ వుద్యమాలలో పాల్గొన్నారు. శాసనసభ్యుడు. న్యాయశాఖ, రిజిస్ట్రేషన్ కోర్టులు.

● యస్. రంగారెడ్డి: లాయరు. కడప జిల్లాబోర్డు మాజీ అధ్యక్షుడు. కాన్స్టిట్యూయంట్ అసెంబ్లీ సభ్యులుగా ఎన్నికైనారు. పాత కాంగ్రెసువాది. పబ్లిక్ వర్క్సుశాఖ.

నెల్లూరు ముచ్చట్లు

(5 వ పేజీ తరువాయి)

పట్టు తీర్మానించుకొన్నారట. శ్లేష్మైనదని! కాని నెల్లూరు జిల్లాలో కూడా పెద్దనోటితో యేద్యదం తేల్చగాని రాజులపేటలు మంత్రిత్వానం ఇక్కడకూడా వున్నది. కావున దబ్బు పంపేటప్పుడు చెరిసగం చేయండి.

ఈ శుభముహూర్తంలో నే డాక్టర్లకు మరో మనవి:– టించర్ కార్డిమోయిత్యాది ముస్తేకదార్థములకొంతవరకు డాక్టర్ల అవినీతివల్ల, మందులషాపు వారి అధికాశవల్ల, టపుకాలో త్రాగుడు విపరీతంగా పెరిగిపోయింది. డాక్టర్లు ఈ దశ మరూ లేకమైనపుడు కొంచెం దీనివిషయం శ్రద్ధవుమ్చు పుందురు గాక!

◆ ◆ ◆

శివరామయ్యపంతుల చిత్రపటం :– నెల్లూరు ప్రముఖ న్యాయవాదులును, లలితకళారాధకులును, ఆంధ్రసభ జనకులునగు శ్రీ తూములూరు వెంకటశివరామయ్య పంతులవారి చిత్రపటావిష్కరణ మహోత్సవము 14 వ తేది సోమవారం సాయంత్రం పురమందిరమున జరుగును.

45 సంవత్సరాలు స్వాతంత్ర్యం కోసం జైలులో నెల్లవారి నిరంతర గానగమతిప్పి దేశభక్తులు గాచిన శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు అధ్యక్షులుగా, సైమన్ కమీషన్ బహిష్కరణ సందర్భమున బ్రిటిష్ తుపాకులకు రొమ్ము విచ్చిన ధీరకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారు చిత్రపటము నావిష్కరింతురు.

◆ ◆ ◆

శ్రీరామనవమి:-

"జననిందకుమ్మల బంధుమిత్రులను
యిచ్చాపౌఖ్యాలును విడిచి
వనుచింతింపక కైకచేతికి
ప్రజంబట్టించి చేపెట్టలుం
దునోలో కాన చతుర్దశాబ్దము
లటుంచుక కుండు శ్రీరాముడు
ద్రవ్యేంద్రుండు నిజేశ వట్టి
నుకుం తక్కింగాంచలే మాతకో!"

—దువ్వూరి కోకిల

ఆ శ్రీరాములవారి జననోత్సవం 6 తేది భారతదేశముతోపాటు పత్తేఖాన్ పేటలో కూడా వైభవోపేతంగా జరిపిరి. పిల్లల పుల్లయ్యగారు పేదల కడుపు చల్ల బరిచిరి.

◆ ◆

శ్రీ బాలరాజుమహర్షి గారు:-శ్రీ కనకమ్మగారి జబ్బు సందర్భంలో శ్రీ బాలరాజు మహర్షిగారు మద్రాసునుండి యీరోజు నెల్లూరికి వత్తురు. బహుశా రేపంతా నెల్లూరులో నేవుండవచ్చును.

◆ ◆ ◆

నాగస్వరం:- దాన్ని మేము నాగస్వరమనే అంటాము గాని, నాదస్వరం అనము.

కరతలింగంగాయేదుపుస్సాద మంచి భాగ్యవంతుడైన శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు చేయుచుంటూ తన పెళ్లి కార్యానికి శ్రీ టి. యన్. రాజరత్నం పిళ్లై నాగస్వరాన్ని పిలిపించుకొన్నాడు.

శ్రీ వేణుగోపాలస్వామి పెళ్లిసంగతి మన కెందుకుగాని పిళ్లైగారి చేతిలోని సన్నాయి కట్టె ఒక గంటసేపు అమృతాన్నొలికించి శ్రోతల కెన్నంతా ప్రాణములను చేసినదని, కాని ప్రతిభ మరచిపోలేకున్నాము. అద్భుతం అనేట్టె ప్రతిభేనా అనుకుంటే, మా సైగం రామచంద్రయ్యదగ్గరవున్న సన్నాయికట్టెను పరికిస్తే "తూ తూ" అంటదిగాని మరే మీ పలకదే! కాని ఆ నిర్జీవపదార్థాన్ని సజీవంచేసి, ముమ్మల నిర్జీవులంజేసిన ఆ విశ్వేశగాని ఆ ప్రతిభ, కేవలం ఆ సన్నాయికట్టె కాదుసుమా, కళాకారునిదే సుమా!

'జమీన్ రైతు' క్షామనివారణనిధి

రాయలసీమ - నెల్లూరు - గుంటూరుజిల్లాలలోని మెట్టతాలూకాలు దుర్భరక్షామానికి గురియైవున్నవి. అద్భుతపరిస్థితులు బెంగాల్ క్షామాన్ని గుర్తుకు తెస్తున్నాయని ప్రతినాయకులు వెంటనే ప్రభుత్వోద్యోగులవరకు చూచి వచ్చినారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వంచేసే సహాయానికితోడు, తక్కినవారినుంచి ప్రజల సహకారం గావోడ్పడి క్షామపీడితులను కాపాడవలసివుంది. అందువల్లనే ఈవారంనుంచి 'జమీన్ రైతు' క్షామనివారణనిధిని ప్రారంభిస్తున్నాం. ఉదారులు ముందుకువచ్చి విరివిగా విరాళాలొసంగి సహాయపడగలరని ఆశిస్తున్నాం. మాకు చేరే ప్రతి కానీ రామకృష్ణమిషన్ వారి ద్వారా క్షామపీడితుల కందజేయబడుతుంది. ఈ రోజువరకు, మాకు అందిన విరాళాలు ఈ దిగువ ఇస్తున్నాం. పంపేవారు 'జమీన్ రైతు' క్షామనివారణనిధి, జమీన్ రైతు, నెల్లూరు అనే అడ్రసుకు పంపగోరుతాము.

జమీన్ రైతు	రు 16-0-0
నెల్లూరు వెండి-బంగారువగల వర్తకులసంఘంద్వారా వచ్చిన విరాళాలు:	
దువ్వూరు సుబ్రహ్మణ్యం	25-0-0
గుండాల వెంకటసుబ్బారెడ్డి	25-0-0
సేట్ వరదాజీతారాచంద్ కంపెనీ	25-0-0
జవాన్‌మల్ గేవ్‌మల్	25-0-0
జుహార్జీ రత్నచంద్	25-0-0
చునీలాల్ గేవ్‌మల్	25-0-0
క్లైన్ జాగాలరి	25-0-0
సేట్ రత్నతీగేవ్‌మల్ కంపెనీ	25-0-0
గుండాల పేరారెడ్డి	25-0-0
సేట్ జవార్‌మల్ గేవ్‌మల్	10-0-0
ఆర్కాట్ మునుస్వామి	10-0-0
తాతా రాఘవులుశెట్టి అండ్ సన్	10-0-0
కనుపర్తిపూడి నారాయణశెట్టి	10-0-0
ధనలక్ష్మి అండ్ కో	10-0-0
పోకూరు పోతన్నశెట్టి	10-0-0
కొప్పర్తి సుబ్రహ్మణ్యం	5-0-0
వరదా వెంకటశేషయ్యశెట్టి	5-0-0
గోలి పిచ్చయ్య	5-0-0
చింతల మునుస్వామిశెట్టి	5-0-0
చింతల రంగనాథంశెట్టి	5-0-0
సేట్ రత్నచంద్ కాంతిలాల్	5-0-0
పస్యం భువన వెంకటరత్నంశెట్టి	3-0-0
ఆదిమూలం పుల్లకోటిశెట్టి	2-0-0
సిద్ధాలత్రిన వెంకయ్య	2-0-0
సావ రామచంద్రయ్యశెట్టి	2-0-0
కొంకేటి వరదనారాయణశెట్టి	2-0-0
దుగ్గిశెట్టి నారాయణశెట్టి	1-0-0
షేక్ రహంత్ మియాసాహేబు	1-0-0
మహమ్మదు ఖాన్ మొహిద్దీన్	1-0-0
షేకు ముస్తాన్ సాహెబు	1-0-0
షేకు చిన్నసాహెబు	1-0-0
షేకు గులాంద స్తగిర్‌సాహెబు	1-0-0
కామిశెట్టి సుబ్బరామయ్య	1-0-0
—యిప్పటికి మొత్తం	రు 349-0-0

పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరు ఉపన్యాసం

5 తేది కమ్యూనిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్యగారు నెల్లూరు వచ్చారు. పెద్దబహిరంగసభ జరిగింది. దాదాపు పదిపదిహేనువేల మందిజనం వచ్చారు. ఎక్కువభాగం కోవూరు తాలూకానుండి తీసుకురాబడ్డారు.

నాయకుడు సుందరయ్య, కారణం ఏదైనా ఆంధ్రదేశంలో సాయుధపోరాటాన్ని కమ్యూనిస్టుపార్టీ జరిపిందీ అని వందసార్లు ఒప్పుకుంటే కమ్యూనిస్టును కావని ప్రజలను మోసపుచ్చి గెల్చిన భండపల్లి కృష్ణారావు మొరరజమరినాళ్ళనుండి ఈ నాటివరకు కమ్యూనిస్టులు తెలుగుదేశం ఆయుధపోరాటం రాకుండా నిరోధించారు అని పరిశుద్ధమైన అబద్ధం చెప్పుదాన్ని శ్రోతలు "ఖచ్చితంగా" నిరశించారు.

సుందరయ్యగారి వుపన్యాసంలో నెహ్రూ ప్రభుత్వం నైజాముతో కలసి రైతులపై దండెత్తింది అని అన్నారు కాని హైదరాబాదు మీద యుద్ధం ప్రకటించి, నైజాము జుట్టుపట్టి వంచిన నెహ్రూ ప్రభుత్వం నవాబుతో జేతులు కలిపిందని సుందరయ్య మోసపుచ్చడం అవహాస్యంగా లేదా? కమ్యూనిస్టులు రజాకార్లతో చేరి ప్రజలను హింసించకుంటే ఈనాడు వారివద్దనున్న అధునిక ఆయుధాలన్నీ ఎక్కడనుండి వచ్చాయి.

ఆయన వుపన్యాసంలోని మరొక విషయం ఎన్నికలలో కాంగ్రెస్ ప్రతినిధిత్వాన్ని కోల్పోయిందని, కాంగ్రెస్‌ను ప్రజలు వద్దన్నారని, అందువల్ల కృత్రిమమార్గాన కాంగ్రెసు మంత్రివర్గాన్ని నిర్మించడంగాని, దానిని ఎవరైనా బలపరచడంగాని ద్రోహమని చెప్పారు. కాని ఆంధ్రదేశంలో పోలయిన 60 లక్షల ఓట్లలో కమ్యూనిస్టులకు గాని, వారి సానుభూతిపరులకు గానిపోయింది 15 లక్షలు మాత్రమే. అంటే ఓటర్లలో మెజారిటీ మంది కమ్యూనిస్టుల నియంతృత్వాన్ని, రాక్షసత్వాన్ని నిరసిస్తూ ఓట్లుచేశారన్నమాటేగదా! కమ్యూనిస్టులు ప్రభుత్వానికి రాకూడదని తీర్పు ఇచ్చేరుగదా! ప్రజాస్వామికమంటే నమ్మకంలేని, తెలియని, కేవలం నియంతృత్వధోరణిలో పోయే కమ్యూనిస్టులకు ప్రజాస్వామిక సూత్రాలు ఎలా తెలుస్తాయి. సుందరయ్య వుపన్యాసాన్ని విన్నవున్న ప్రతి ఒక్కరు అసహ్యించుకున్నారు. అరగంట కాకముందే తెచ్చినజనంలో జనంతప్ప టప్పగాలోవారు ఒక్కరుకూడా లేరంటే అతిశయోక్తి గాదు!

—మా. వి.

మద్రాసుమంత్రివర్గం

(మొదటి పేజీ తరువాయి)

వుంటే బాగుండేది. ఇకముందైనా అవకాశమున్నపుడు దీనినిగూర్చి ఆలోచించడం అవసరం.

ఆంధ్రదేశానికి సంబంధించేగాక, తమిళనాడులో కూడా ఒకేజిల్లాకు రెండుస్థానాలు లభించాయి. కోయంబుత్తూరుకు రెండు, మద్రాసు సిటీకి మూడు వచ్చాయి.

ఈ మంత్రివర్గ నిర్మాణవిషయంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుల సలహా సంప్రదింపులు కూడా లేవట. ఇందులో తమిళ సభ్యులలో కామరాజుకు సంబంధించినవారుగాని, ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకు సంజీవరెడ్డి మనిషిగాని లేకపోవడం గమనించదగివుంది.

డాక్టర్ యం. కృష్ణారావు, పట్టాభిరామారావు, యస్. రంగారెడ్డి బెజవాడ గోపాలరెడ్డిగారికి చాల సన్నిహితులు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

జిల్లారాజకీయాలు

ఒకప్రక్కనుంచి కమ్యూనిస్టు ఉపద్రవం ముంచుకొస్తున్నా మన కాంగ్రెసు నాయకులకు కొట్టుకుట్టినట్లుకూడా అనిపించడంలేదు. గోపాల రెడ్డిగారేమో యింకా మద్రాసులోనే కూర్చొని వున్నారు. ఏ. సి. రెడ్డిగారు కెందుకులేన్నా అని చేతులు ముడుచుకొని కూర్చొనివున్నారు. కోదండరామిరెడ్డిగారుచూస్తే జిల్లా కాంగ్రెసు అధ్యక్షస్థానానికి రాజీనామాను ప్రెసిడెంటుకు పంపించానుగదా యిక నాబాధ్యత తీరిపోయిం దనుకొంటున్నారు (రాజీనామా అంగీకరింప బడేవరకు ఆయన అధ్యక్షస్థానంలో వున్నట్టే నని అనుకోవలసివుంటుంది) జిల్లా కాంగ్రెసు పునర్నిర్మాణము — పునీతము అయ్యేంతవరకు పనిచేస్తుండడానికి కాంగ్రెస్ సేవాసంఘము అనేసంఘాన్ని నిర్మిస్తే అది దబ్బురేక కూర్చొని వున్నది. కిమతఃపరమాశ్చర్యం?

ఏ. సి. రెడ్డి — మంత్రిపదవి

ఈ దఫా ఏ. సి. రెడ్డికి మంత్రిపదవి మీద కాంక్షవుండేవదని, జాతీయంలోకూడా గ్రహింపు వచ్చిందుకొచ్చి సహాయపడడానికి సిద్ధంగావుండే వదని యిప్పుడు వినవస్తున్నది.

అది నిజమయితే యీ డొంక తిరుగుళ్లెందుకంటే, ఈ ద్రావిడప్రాణాయామమెందుకంటే, ప్రత్యక్షంగా నలుగురితో మాట్లాడి చెంగన్నకు బదులు కొన్ని రోజులు తాను నిలబడివున్నా ఈ దఫా మంత్రి పదవికి చాన్సువుండేదిగదా! గోపాలరెడ్డిగారికే యేమి? జిల్లలో యెవరికి వచ్చివుండినా కొంత సంతోషం కల్గివుండునే! కృష్ణాపెన్నార్ ప్రాజెక్టు విషయంలో కొంత వుపకారం జరిగి వుండునే!

యింతకు నెల్లూరుజిల్లా దురదృష్టము.

స్వాతంత్ర్యోద్యానవనం

ఈపార్కు ఒక శిమోవ పడును కట్టా లుట్ట గంపలో పెట్టి నీలగిరికొండ ఎక్కించింది.

ఒక కాంగ్రెస్ ఎలక్షన్ స్పెషల్ ట్రెయిను ను బ్రిడ్జిమీదనుంచి పడిలలోకి త్రోసింది.

ఒకదానిని సివిల్ కోర్టు కెక్కించి 'అత్త కొమ్మలచెల్లె — తిరునాళ్ళకెళ్లె' అన్నట్లు ఖర్చులతోకూడా నెత్తిన ఒడపేసింది.

చివరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికూడా అప్రతిష్టపాల్జేసి కూర్చోంది.

ఇంతటితోయిందా? రేపు మునిసిపల్ ఎలక్షన్లోకూడా కాంగ్రెసుఅంటేనే మనసిరాయడానికి బొగ్గులంమాకుతున్నది.

ఇది యీ పార్కు చేరట కాంగ్రెసుకు పరిగిన పరాభవకాండ.

మొన్న 31 తేది జరిగిన మునిసిపల్ మీటింగులో పార్కుకు ముఖంగావున్న పదమట భాగాన్ని మాత్రం అఖండ కొల్లకగృగారి పిటీషను ప్రకారం స్వంతదారుల కొదిలిపెట్టి. తూర్పుభాగాన్ని మాత్రం పార్కుకిందే ఉప యోగపడవల్సిందని ఒక తీర్మానాన్ని అంగీక రించారని, దానికి శ్రీయుత్. నారాయణగారు, కందికట్టు కన్నయ్య, బిప్పర్తి సుబ్బరాయుడు మొన్నగునాడు ఆక్షేపణ వ్యతిరేకించారని తక్కు వందని చేసుకొన్నారని తెలుస్తున్నది. అంటే యీ తీర్మానాన్ని ఆ కాత్రిబండికి ముద్రాసు కెక్కించివుంటారని, కోర్టు - పాతానందు

పరిపూర్ణత్వం దాన్ని అంగీకరించివుంటుందని మన మనుకోవలసివుంటుంది. దీనికి నెల్లూరు పబ్లిక్ మరేరాను ఒప్పుకోదు.

కాని చేయగల్గిందేమిటి? ఏ. సి. రెడ్డిగారి యినా యీ పార్కులందు శ్రద్ధవుండేవారింక ప్లాను పరిమండిని చేర్పించి మంచి చెడ్డా వచ్చి చెప్పి యేదయినా చేసివుంటే బాగుండేది. నాయకుడ చేవారు చేయవలసిన పద్ధతిది.

ఇందులో యదార్ధమేమిటంటే ఏ. సి. రెడ్డి తమ్ముడు బగైరాలకు అపారవట్టమేర్పడేమాట నిజం ఆ నష్టమును తగ్గించే నిమిత్తం పార్కు ముఖాన్ని మినహాయించడంవిర్పడ్డది పబ్లిక్కు వ్యక్తుల నష్టపెట్టవలెనని అభిప్రాయించలేదు. ఈ నాల్గుమాటలే పరిమండిని చేర్చి చెప్తే యెంత సరసంగావుండేది.

ఇంతకు జరిగిందేమో జరిగిపోయింది. మునిసి పల్ తీర్మానమేగనక విధిలేకుండా అమలుజరగ వలసివట్లుంటే, మా చిన్న సలహా ఒకటి:— పడమటి ప్రక్క మినహాయించేభాగంలోనుంచి యీ పార్కుకు ముఖద్వారం యేర్పరచి వున్నారు. సుబేదారుపేట రోడ్డులోనుండి యీ పార్కులోకివచ్చే పాతముఖద్వారాన్నే వుంచే టట్లయినా చూడడంమంచిదని, ఆముఖద్వారం కూడా కొంచెం వెడల్పుగావుంచి ఆ పార్కుకు అందంవచ్చేట్లుచేసి దాని ప్రతిష్టను కొంతవర కయినా నిలబెట్టవలసిందని, కాంగ్రెసు ముఖతా ఏ. సి. రెడ్డిని కోరుచున్నాము. మరిన్ని ఆ స్థలం స్వంతదారులచే పార్కుకు మంచిదానం ఏ దైనా చేయించవలసిందనికూడా కోరు చున్నాము.

హరిజనగరళ్ళు హోస్టలు

"మంచికేసెకు చెంచెరిను పాగడుదురుగాని కేటుని దలవరుగదా!"—ప్రభావ.

పిల్లలు ఆడుతుంటే, ఆమె పాడుతుంటే లౌడ్ స్పీకర్లో వెలుగల విసేవారంతా సినిమాస్టార్ జి. వరలక్ష్మిపాట అనుకున్నారట.

"కాదు ఆపాట మా సంగీతోపాధ్యాయిని రంగనాయకమ్మగారిది" యని శ్రీ కస్తూరిదేవి విద్యాలయం సంగీతవిద్యార్థినులు సగర్వంతో అన్నారట.

పాట ఎవరిదైతేయేంగాని, ఆట-పాట ఒక దానితోనొకటి మిళితమైన లఫ్రికరేటర్ బాదంఫర్లో చలువను తీసిన విదేశీయుడానికి సాధ్యంకానట్లు రెండూమిళితమై కంటికి-చెవికి ఆనందరసాన్ని నిండుకేసినవని ప్రేక్షకులన్నారట.

వరలక్ష్మిపాటకంటే మాట ఎక్కువగానని అన్నపూర్ణమ్మగారంటే, పాటకూడా పాడి వుంటే మాటకూడా పెరిగేదిగదా అని మేము న్నాముట.

నాయకుల సంచారం

ఈదఫా గోపాలరెడ్డిగారిని మంత్రిగా రానీ యకూడదని అంతర్నాటకమాడి విరగబడ్డ సంజీవరెడ్డి - శ్రీ వెంకట్రావుగారలు నెల్లూరు జిల్లా స్థానికసంస్థలసందర్శనార్థం 14, 15 తేదు లలో జిల్లా స్థానికనంతా సంచరిస్తారట 14 తేది వెంకటగిరిలో ప్రారంభమై, రాత్రూరుదారిన 15 సాయంత్రానికి దర్శిలో గస్తెక్కుతారట. సంచారకార్యక్రమ వివరాలేమీ రాలేదు.

కూలీలే అడ్డగించి లంచం తీసుకొంటున్నారు

ముత్తుకూరు రోడ్డుమీద నెల్లూరుకువచ్చే రోగులయ్యాన్ని 1వ మైలుకడ్డ హరిజనులు అడ్డగించి లంచాలుతీసుకొని వదలిపెడుతున్నా రట. ప్రతిబండికి అరేమాడిరి వసూలుచేస్తున్నా రట. అందుకల్ల నెల్లూరులో కచ్చిబియ్యం దొంగతనంగా 0–9–0 లు అమ్ముతుంటే, పుప్పడుబియ్యం హోటళ్లకు 0–13–0 వంతున అమ్ముతున్నారట. అడ్డగించి లంచాలు తీసు కొనేవారిని తాలూకా సప్లయి ఆఫీసర్ పట్టిచ్చే యేర్పాట్లుచేయడమవసరం.

పరాయి పశువులు

చినచెరుకూరులో కోడూరు సుబ్బరామిరెడ్డి వద్ద కొన్ని కోడెదూడ, తెల్ల కోడెదూడ, కారుపెయ్యదూడ, మరొక రోమముల పెయ్య దూడ, యీ నాల్గు యెక్కడివో తప్పించు కొని రెడ్డిగారి పశువులలో వున్నవట. యూజమానులు వచ్చి తోలుకుపోవచ్చును.

అవి - ఇవి

డి. యస్. పి:- మన విజయరంగనాయకులు గారు మద్రాసుకు మార్చబడి. వారికి బదులు యస్. బాలకృష్ణయ్యనాయుడుగారిని మనకు నియమించారు.

పాతనాయుడుగారు మెరుపు. పోలీసుశాఖకు ఆ మెరుపు తెగదుకుదా!

ఓ క్రొత్త నాయుడుగారూ! యిక్కడ పోలీసు బిగువులాలా సడలిపోయింది. కొం దరు కొంగతనాలు విపరీతంగా పెరిగిపోయినవి. కపాడికపాలేమంటే దొంగలమునాము తర్పీదు చేసే పాఠశాలలగా యేర్పడిపోయింది. ఇంకా దినదినాభ్యుదయంగా పెరిగిపోతున్నది. పంతళ్ళ రాశికైపైబడి నిల్వలోవున్న పోలీసుసరుకునంతా ఎగుమతిచేసి, మనుకుగలక్రొత్తసరుకునుదించడం చాలా అవసరంగావుంటుందేమోఆలోచించండి.

డాక్టర్ల స్థానదిధి:- మొన్న డాక్టర్లంతా సమావేశమై స్థానదిధికి దబ్బురనూలుచేయవలసి ... కొరత ... లేదలో

నెల్లూరు డిస్ట్రిక్టు కోర్టులో.

O. P. No. 18 of 1952.

కేటుం పొన్నలూరు లక్ష్మీనరసారెడ్డి యొస్టేటు విషయములో:-

(1) చేవిరెడ్డి కోదండరామిరెడ్డి (2) సన్నపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (మైనరైనందున) నెక్స్టుఫ్రెండు తండ్రి కృష్ణారెడ్డి —పిటీషనర్లు.

—: నోటీసు :—

కేటుం పొన్నలూరు లక్ష్మీనరసారెడ్డికి రావలసి యుండిన బాకీలను రాబట్టుకొనుటకు పిటీష నర్లు తమకు సక్సెషన్ సర్టిఫికేటును యిప్పింప మని పిటీషన్ దాఖలు చేసుకొన్నందుకు 16–6–1952 తేదికి వాయిదా వేయబడి యు న్నది. అందుకు ఆక్షేపణవున్నవారు ఎవరేగాని సదరుతేది ఉదయం 11 గంటలకు కోర్టువారికి తెలుపుకోవచ్చును. లేని యెడల వారికరోక్ష ముందు తీర్మానించబడును.

—మెనసూరు ఆదిశేషారెడ్డి. పిటీషనర్ల అడ్వొకేటు.

మాసేహారిస్ ట్రాక్టర్లు - - -
ప్రపంచ ప్రఖ్యాతి
అన్నివిషయములలో ఆరితేరినవి, అద్వితీయములైన పనిముట్లు
అనేకరకాలు కఠిన పరిస్థితులలో కలకాలం నిలువగలిగేవి గనుక
పొలంమీద పులి
తాము వాడిచూచిన అనేక యంత్రాలలో ఇవి తృప్తికరములని ప్రముఖ
వ్యవసాయ దార్లలో నొకరగు
శ్రీ పెనుబోలు వెంకట్రామిరెడ్డిగారి అభిప్రాయం!
లారెంజ్ జర్మన్ యింజన్లు సువుఖంగా శాశ్వతంగా పనిచేయగలవు
శ్రీ లలితా ఏజెన్సి - దండాయుధపురం - నెల్లూరు

భీమవరం డి॥ ము॥ కోర్టులో

ELLORE D. M. C.

O. S. 55 of 51. E. P. 305 of 51

పెనుమెత్స సీతారామచంద్రరాజు —వాది

కట్టిపూడి సుబ్బారావు —ప్రతివాది

యీ దిగువ వివరించిన షెడ్యూలు ఆస్తిని భీమవరం డి॥ ము॥ కోర్టువారివలన 28-4-52 తేదీన పగలు 11 గంటలు లగాయతు వేలము వేయబడును.

షెడ్యూలు :-

పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం తా॥ వుండి సబురిజిస్ట్రారులో చేరిన నిడమర్రు గ్రామం తా॥ జిరాయితీ పల్లం.

(1) R. S. No. 421/2A యం 3-25 ట్లు

(2) do. No. 421/2B యం 0-20 ట్లు

యం 3-45 ట్లు

భూమిన్నీ, ఫలవృక్షములసహా.

—యన్. సుబ్బేశ్వరరావు,
వాదిఅడ్వకేటు.


మావద్ద క్రొత్త రకములతో నకిలీ సేఫులలో యెనామల్ రంగులచే యినుప పెట్టెలు, బీరువాలు, క్యాష్ పెట్టెలున్నగైరాలు గ్యారంటీగా చేసి యివ్వబడును.

K.S.Y.D కొం. చెట్టి సుబ్రమణ్యం, యేల్చూరు దొరస్వామిశెట్టి అండ్ కంపెనీ, 201, గోవిందప్పనాయుని వీధి - మద్రాసు-1.



నెల్లూరు జిల్లా కోర్టులో

O. P No. 17 of 1952.

శేలూరు సుబ్బారెడ్డి ... —పిటీషనరు.

భూంపల్లి శంకరమ్మ —రెస్పాండెంట్లు.

In the matter of appointment of a Guardian to the minor Ippagunta Subba Reddi:-

ఇందువల్ల తెలియజేయునది యేమనగా: పై పెంబడిన మైనరు యిప్పగుంట సుబ్బారెడ్డి తా॥ ఆస్తికి అతని మేనమామయగు (పిటీషనరు) శేలూరు సుబ్బారెడ్డి గార్డియన్‌గా నుండుటకుగాను ఈ కోర్టులో పిటీషన్ దాఖలుచేసుకొనియున్నారు. ఇందువిషయమై సదరు మైనరు యిప్పగుంట సుబ్బారెడ్డికి బంధువులున్న యెడల వార్లుగాని యీ పెంబడిన రెస్పాండెంటుగాని ఆక్షేపణ వున్న ఎడల పై కోర్టువారియెదుట 18-4-1952 తేదీన పగలు 11 గం॥కు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు వుత్తర్వులు కాగలదు.

—కె. వి. రఘురామారావు—పిటీషనరువకీలు.

చర్మరక్షక

(రిజిష్టర్డు)



కురుపులు, తామర, కర్ణాణి, మొటిమలు, పొడలు- గ్యారంటీగా నయమగును.

చర్మరక్షకడిపో- మద్రాసు-6.

కుష్ఠు — బొల్లి

వగైరా మేహమత్వరా — సెగ — సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స

క్యాటలాగు ఉచితం.

జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]

"ఆయుర్వేదాశ్రమము"

గోపాలపురం :: తూర్పుగోదావరి.

శ్రీ బాలరాజ మహర్షి ఓషధులు

● గుణమిచ్చినవారు ●

పోట్లపూడికరణం నెల్లూరు వెంకయ్య: ఇతని వ్యాధి బలతరమైనది. జనరల్ ఆసుపత్రి నుండికూడ తిరస్కరింపబడినది. మహర్షిగారి మందుతో నాటికి 98 పాళ్ళు నెమ్మదించింది.

* * *

శేశకటి:- వాయువు పెట్టుయిలాగా పిక్కపల్లెలో ఒకరికి గోగాకుపచ్చడి వాట్లురోజుల వాడేటప్పటికి శేశకటి నెమ్మదించినదని—

చలిజ్వరము:- ఆతే పూరిలోనే చిల్లగింజ ప్రయోగంతో చలిజ్వరం పోయినదని — ఈ రెండువిషయాలు వెంకటగిరి ఎస్టేటు రెవిన్యూ డ్రాయర్ భార్య లక్ష్మమ్మగారు తెలిపిరి.

* * *

పరేమిరియా - ఉల్లిపాయలతో పండ్లుతోమినందున వెంటనే పండ్లనుండి రక్తం కారుట నిల్చిపోయినదని నీలగిరి మున్సిపల్ కమీషనరుభార్య ఆదెమ్మ గారు తెలిపిరి.

* * *

జమీన్ రైతు అసిస్టెంటు మేనేజింగ్ ఎడిటర్ పార్థసారథిభార్య చాలాబలహీనంగా మంచం పట్టి లేవలేకుండా వుండినది. మహర్షిగారి మందు రెండుమాసములు వాడగా యిప్పుడు పూర్తిగా నెమ్మదించి స్వంతంగా వంట వగైరా కుటుంబ నిర్వహణం చేసుకుంటున్నది. ఏం మందిచ్చాడో ఏమిటో?

* * *

డాక్టర్ శ్రీ మల్లవరపు శ్రీనివాసరావుగారి కొమరుడు ఒక సంవత్సరంగా ఒక కురుపుతో బాధపడుతుండినాడనీ, రైలు-ఆసుపత్రిలోను ఆపరేషన్-లక్షలాది పెన్సిలిన్ ఉపయోగించబడినా పూర్తినెమ్మదికాలేదనీ, తర్వాత మహర్షిగారు లోపలకు రక్తచందనం పైకి సీమగొబ్బిగింజలు మజ్జిగలో కలిపి వుపయోగించగా పూర్తిగా నెమ్మదించినదనీ, డాక్టర్ శ్రీనివాసరావుగారే చెప్పిరి. ——

పాటబాడి దల్పారి, మిగతా పాటూదార్లకు నుంచి, ఋద్విక్తున ఆ పురానా పెద్దమనిషిని కనిపెట్టి వుండమంటాడు ఒక గ్రామస్థుడు. ఏం గురవయ్యా! ఆశేమిటి?

* * *

కోవూరు వెటర్నరీ హాస్పిటల్ మార్చగూడదు

ఇప్పటున్న పశువైద్యశాలను అల్లూరుకు మార్చబూనుట విచారకరం. ఇది ఒక్క కోవూరు పట్టణానికే గాక చుట్టుపట్ల అనేక గ్రామాలకు చాల వుపయోగకరంగా వున్నది. దీనిని కోవూరునుండిమార్చిన రైతులు యెంతో యిబ్బందిపడవలసివస్తుంది. ఇప్పటుండేది వుండ పెంక ఆల్లూరులో పెట్టదానికంటే, అచ్చట క్రొత్తగా ఒక హాస్పిటల్ను పెలకొల్పిన ఎంతో సౌకర్యముగా వుంటుంది. కావున పై అధికార్లు కోవూరు చుట్టుపక్క గ్రామాలవారికి కలుగనున్న ఈ అసౌకర్యాన్ని గుర్తించి, కోవూరు హాస్పిటల్ను మార్చకుండునట్లు కోరుచున్నాను ప్రార్థన.

—నన్నపురెడ్డి వెంకారెడ్డి.

* * *

సూళ్లూరుపేట తాలూకా రైతుసంఘ స్థాపన

శ్రీ లక్ష్మిపూడి పేరారెడ్డిగారి అధ్యక్షతన 5-4-52 తేదీ జరిగిన రైతు మహాసభలో తాలూకా రైతుసంఘము స్థాపించబడి ఈదిగువ తీర్మానములు గావించబడినవి.

గత నాలుగు సంవత్సరాలుగా పంటలులేక ఈయేడుకూడా ఎండిపోయి, రైతులు చెల్లించలేని స్థితిలోవున్నారు కావున శిస్తురెమిషన్ యిస్తూ, ఇతర ప్రభుత్వ అప్పులకుగూడా వాయిదా ఒక సంవత్సరం పొడిగించవలసిందని; మరమ్మత్తు కావలసిన చెరువులు, కప్పలు కాలువలను వెంటనే రిపేరు చేయించవలసిందని; కరువుపనులక్రింద కూలీలకు పనులు కల్పించుటకు కోటపోలూరు బ్రాంచి రోడ్డునుంచి మల్లాం రావిగుంటపాలెంవరకు, సూళ్లూరుపేట నుండి ఆటకానితిప్ప, వాటంబేడులకు, మన్నార్ పల్లినుండి మన్నారుపోలూరు బ్రాంచిరోడ్డు వరకు, కారూరునుండి ట్రంకురోడ్డుకు, నాయుడుపేటనుండి కోటకు రోడ్లువేయించవలసిందిగా కోరుతూ తీర్మానించబడింది.

తాలూకాలో ధాన్యసేకరణను విరమించవలసినది, ఈ తాలూకా రైతులకు విత్తనాలకు, కర్చు సాయ ఖర్చులకు మిగులుప్రాంతంనుండి ధాన్యం తెచ్చి యివ్వవలసిందిగా కూడా తీర్మానించబడింది.

తాలూకా రైతుసంఘానికి శ్రీ పేరారెడ్డి గారిని అధ్యక్షులుగా, ముప్పిరాల వెంకటరత్నం, వాదారి శ్రీకంఠయ్యగార్లను కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. —సి. వి.

పల్లెటూళ్లు

(3 వ పేజీకొరవ)

రాజవోలు పరశురామప్రీతి!

ఆత్మకూరుతాలూకా రాజవోలులో 2 తేదీ 35 యిండ్లు కాలిపోయినవి. నష్టం దాదాపు 35 వేలుంటుంది. ఈ ప్రమాదంలో సలుగురికి ఒళ్లుకాలగా ఆత్మకూరు హాస్పిటల్లో చేర్చబడ్డారు. అందులో ఒకే కుటుంబానికిచెందిన ఇద్దరు మరణించారు. ఇద్దరు కోలుకుంటున్నారు. ఇళ్ళు కాలిపోయినవారు తిండి, నీడ, బట్టలేక నానాయాతనలపాలుపడుతున్నారు. అగ్నిప్రమాదబాధితులకు చిట్టమూరు రామిరెడ్డిగారు కొంత సహాయంచేశారు. ప్రభుత్వము దీన స్థితిలోవున్న ఆ బాధితులకు అన్నివిధాల సహాయ పడవలెను. —ఒక రైతు

* * *

చాకలకొండ సంఘం

తెలుగుసంవత్సరాదినాడు గ్రామయువజన సంఘం స్థాపించబడింది. కె వరసయ్యగారు అధ్యక్షులుగా, పి. రాధాకృష్ణమూర్తి కార్యదర్శిగా ఎన్నుకున్నారు. గ్రామాభివృద్ధియే ఈ సంఘలక్ష్యం. —సి. వి.

* * *

ఏవేదువార్త

ఈ గ్రామంలో నే వుంటుంది. ఒక వ్యక్తి పిట్ ఫండులో భాగస్వామిదై మంచిగా

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు

11, దక్షిణమాడవీధి — మైలాపూరు — మదరాసు.

కుంభకోణము బ్రాంచి : 7, పారంగపాణికోవిల - తూర్పువీధి.

తిరుచునాపల్లి బ్రాంచి : 15, వుగ్గిరంపిళ్ళేవీధి-తెప్పకుళం P.O

— అన్ని మందులషాపులలోను దొరుకును —



మహాత్రిఫలాది తైలము

రక్తపోటు, నిద్రాభంగము - శిరోభ్రమ, మనోదౌర్బల్యములకు

★

కల్యాణాశ్రమము
నెల్లూరు.

నోటీసు

నెల్లూరుజిల్లా సెంట్రల్ లైబ్రరీకి ఫర్నిచర్స సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు 15-4-1952 తేదీలోగా కావలయును. వివరములు ఈ క్రిందివారివలన తెల్సుకోవచ్చును.

—పి. సుందరరాజులు,
District Educational Officer &
Secretary, Local Library Authority,
NELLORE.

ఎడిటింగ్ అంటే ఏమిటో?

(2 పేజీ కొరవ)

లోంచి తిస్తాయి. అకస్మాత్తుగా చిత్రించాల్సిన "షాట్స్" అన్నిటినీ వివిధ ఏంగిల్స్‌లో తీస్తాయి. మరుసటి రోజు థియేటర్‌లో చూసే వీలు నిచ్చే ఏ పరిజ్ఞానమైనా ఉందా? ఉంది. ప్రధానంగా ఆ చిత్రాన్ని మూటకట్టి వదిలేయకుండా చిత్రాన్ని చూసేవరకూ ఉండటం. ఆ చిత్రాన్ని మూటకట్టి వదిలేయడం అంటే ఎన్ని అడుగులు తీసినా ఎన్ని అడుగులు ఎడిట్ చేసినా ఎన్ని అడుగులు ఎడిట్ చేయకుండా వదిలేసినా ఎన్ని అడుగులు ఎడిట్ చేసి వదిల

ముఖ్యవార్తలు

ప్రతి ఓటరుకు 0—6—5 ఖర్చు

ఉత్తర ప్రదేశ్ లో ఎన్నికల నిర్వహణకైన ఖర్చుచూస్తే, ప్రతి ఓటరుకు రూ 0—6—5 లు ఖర్చయినట్టు తేలింది. రాష్ట్రంలో 319 లక్షల మంది ఓటర్లున్నారు. ఇప్పటివరకు ఎలక్షన్లకు అయినఖర్చు రూ 1,27,19,330 లు.

కమ్యూనిస్టుల దేరా

అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం బొంబాయినుండి మద్రాసుకు మారుస్తారట. బొంబాయిరాష్ట్రంలో కమ్యూనిస్టులకు మంచి నీస్సుకూడా పుట్టకుండా పోవడమే ఈ గుడారము మార్పుకు కారణమట! మద్రాసులో మాత్రం ఎంత కాలముంటారోలేండి!

గుడ్డపై కంట్రోల్ రద్దా?

ప్రపంచమార్కెట్ లో గిరాకితగ్గడం, దేశములో వస్త్రోత్పత్తి అధికంగావడం, వచ్చే సంవత్సరానికి ప్రత్యేకంగా కేటుండా ఏర్పాట్లు చేసుకోవడంవల్ల అన్నిరకాల వస్త్రాలపైన అన్నిరకాల కంట్రోల్సు తొలగించుటకు ప్రభుత్వము ఆలోచిస్తున్నదట. ఉత్పత్తి పుష్కలంగా వున్నప్పుడు ఇంకా కంట్రోళ్లెందుకండీ.

బొంబాయి మేయరు

కార్పొరేషన్లో మెజారిటీ లేకపోయినా, మేయరు ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి 22 ఓట్ల తేడాతో గెలుపొందాడు. కాంగ్రెస్ కు 72, సోషలిస్టుకు 50 ఓట్లువచ్చాయి.

పి. సి. రెడ్డి అర్జీ

మాస్కో వెళ్లడానికి ప్రభుత్వం అనుమతి నిరాకరించడం అన్యాయమని హైకోర్టులో మన పి. సి. రెడ్డిగారు పెట్టుకున్న అర్జీ కొట్టి వేయబడింది.

చైనాలో రైతుల తిరుగుబాటు

చైనాలోని హ్యుపేరాష్ట్రంలో ఒక రైతు మూకా ఒకగ్రామ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంమీద దాడిచేయగా, ప్రభుత్వసైనికులు తోట్యంకలుగ జేసుకోగా యిద్దరిమధ్య సాయుధ సంఘర్షణ జరిగిందట. ఇందులో పెక్కుమంది రైతుల ప్రాణాలు పోయినట్లు తెలుస్తున్నది. ఈవిధమైన ప్రభుత్వ వ్యతిరేకసంఘాలు చైనాలో అధికమౌతున్నాయట.

సుందరయ్య నాయకత్వం

కేంద్ర శాసనసభలలో కమ్యూనిస్టుపార్టీకి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు నాయకుడుగా వుంటాడట.

అందాలపోటీ : టాండన్ వాత

ఇటీవల జరుగుతున్న అందాలరాణుల పోటీలనుగూర్చి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ తన అభిప్రాయం ఈవిధంగా చెలిబుచ్చారు. "చర్మ సౌందర్యం గాదు మనకు కావలసింది. ఆత్మ గుణసౌందర్యం మన కళసరం."

రిపబ్లిక్ అధ్యక్షత

భారత రిపబ్లిక్ అధ్యక్షతకు యిప్పటివరకు ఒక ప్రొఫెసర్ కె. టి. షా నామినేషన్ మాత్రం దాఖలు చేయబడింది. ఈయనను కమ్యూనిస్టులు బలపరుస్తున్నారు. నామినేషన్లు వేయుటకు తుదిగడువు ఏప్రెల్ 12 తేది. ఈలోపున కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రాజేంద్రప్రసాద్ గూడ నామినేషన్ వేస్తారు. ఒక్క మద్రాసు, తిరువాన్కూరులలో తప్ప తక్కిన అన్ని శాసనసభ

లలో, పార్లమెంటులోనూడా కాంగ్రెస్ అభ్యర్థికిబలం కలిగివున్నదికాబట్టి రాజేంద్రప్రసాద్ తప్పక విజయం పొందగలరు. పార్లమెంటులో అద్దుపడాల్లో వివాదాలలో ప్రొఫెసర్ షా పడిపోవడానికి తెలియదు గాని ప్రజాసేవ ఏది సాధ్యమో?

రాజకీయబాధితులు కొడవలూరు చెర్వు

యీ చెర్వులో 24 గురి రాజకీయబాధితులకు 5 యకరములకంటున కొల్చి యిచ్చినారు. కాని భూములకు సంబంధించిన పట్టా కాకితాలు యిప్పటివరకు యివ్వలేదు. దాదాపు 2, 3 సంవత్సరములు అయినది. యీ భూములిచ్చిన తర్వాత ఎంతమందో కలెక్టర్లుకూడా మారిపోయారు. యీ 24 గురు రాజకీయబాధితులు కడు లేదవారు. కొంతిమంది దబ్బుకూడా ఖర్చు పెట్టుకోనివున్నారు. ఈ కలెక్టరుగారైన దయయుంచి పట్టాలిచ్చి సాగుచేసేయేర్పాట్లు చేస్తారని ఆసిస్తున్నాను.

—జి. శేషారెడ్డి, రాజకీయబాధితుడు.

రైతు పంచాంగం

గురువారము

1952 ఏప్రెల్ 3 తేదీ మొదలు సంవత్సరాంతమువరకు గురువు మేషరాశి సంచారము వలన దేశయు దాలకులు పరస్పర స్నేహప్రవులుగ యుందురు. జనులు సుఖముగ యుందురు.

అశ్వనికార్తె అరవ వత్సరాది

1952 ఏప్రెల్ 13 తేదీ ఆదివారం ఉదయం గం 8-30 లకు అశ్వనికార్తె ప్రవేశం అర్ధం-అతివృష్టి—అరవసంవత్సరాది.


ఉదయాస్తమయములు

ఏప్రెల్ 11 తేదీ మొదలు 20 తేదీవరకు, ఉ॥ గం 5.52 నిIలకు, అ॥ గం 6.10 నిIలకు.

ఏప్రెల్ తిధులు

12 శని విదియ ప 12.54 గంIIలకు
13 ఆది తదియ ప 11.55 గంIIలకు
14 సోమ చవితి ప 11.27 గంIIలకు
15 మంగళ పంచమి ఉ 8.36 గంIIలకు
16 బుధ షష్టి ఉ 6.33 గంIIలకు
సప్తమి తె 4.9 గంIIలకు
17 గురు అష్టమి రా 1.22 గంIIలకు
18 శుక్ర నవమి రా 11.44 గంIIలకు

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి



ప్రకటన

నేనున్ను — నిడదవోలు రామచంద్రారెడ్డిగారున్ను నెల్లూరు టింబరుకంపెనీ పేర రిజిస్టర్డు భరంగా చేయు వ్యాపారములో నా భాగమును 6—8—1951 తేదిన ఉపసంహరించుకొన్నాము. అప్పటినుండి సదరు నెల్లూరు టింబరుకంపెనీ ఆస్తి అప్పులతో గాని, వ్యాపార వ్యవహారములతో గాని నాకు యేలాటి సంబంధమున్నూ లేదు అనిన్ని, నాపాలి భాగమును నిలుపుకున్నట్లున్న 31—3—1952 తేదిన తీర్మానమున్నూ అగ్రిమెంటు వ్రాసుకొన్నాము.

కాబట్టి ఇందుకల్ల అందరికి తెలియజేయునదేమనగా:- సదరుకంపెనీ వ్యవహారములతో, ఆస్తి, అప్పులతో నాకు ఏలాటి సంబంధమున్నూ లేదు. సదరు కంపెనీ అప్పులు నన్నుగాని, నా ఆస్తినిగాని బాధించవు.

—బెజవాడ వెంకటరమణారెడ్డి,
అలగానిపాడు (పోస్టు)
కోవూరు తా॥ - నెల్లూరుజిల్లా.

కావలి డి॥ ము॥ కోర్టులో

మానవపట్నం స్మాలు నె 986/48 రు.

కేదారి చినకొండయ్య ... —వాది.
(1) కేదారి రంగయ్యవగైరాలు—ప్రతివాదులు.

యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 30—4—1952 తేదిన బహిరంగమైన వేలంవేయబడును. షెడ్యూలు:

(1) కందుకూరు సబురిజిస్ట్రరులోచేరిన కొల్లూరుపాడు రాజుపాలెం గ్రామంలో ప్రతివాదుల తాలూకు నె 201 రు పట్టాదాఖలా కోరుమెట్ట సర్వె నె 24 రు యం 4—93 ట్లలో ప్రతివాదులకు హక్కు—అనుభవంగల యం 0—75 ట్లకు హద్దులు: [తూ] జంగం బుచ్చమ్మ, ఆ సుబ్బయ్యవగైరాల భూమి [ద] కాలవ [ప] కేదారి సుబ్బయ్య భూమి [ఉ] పెరి వీరరాఘవులు, నవులూరు రంగయ్యవగైరాలభూమి. యీ హద్దుల లోని యం 0—75 ట్లు సర్కారుపాటు రు 375/- లు
(2) నె 75 రు పట్టాదాఖలా సర్వె నె 501/1 రు యం 0—8 ట్లు అనగా 50 అంకణములలో 4 గోడలమిద్దె కట్టిన పూరియింట్లో రెంటిలో కేదారి వరవయ్యకు హక్కుభుక్తములుగల సగంవుత్తరభాగంగాక ప్రతివాదులకు హక్కుఅనుభవంగల దక్షిణభాగం 3 అంకణములు (వసారాటి యింటిలో) తూర్పుయింటిలో 2 అంకణములు యింట్లున్నూ, యింట్ల అడుగుస్థలంగానీ, కాళీస్థలం సమిష్టిన 20 అంకణములున్నూ, యింట్లకుపైకప్పు సామానులు, తలుపులు, ద్వారబంద్రములు, కిటికీలు, యింట్ల అడుగుస్థలం, యీ ఆవరణములోని నాపాలి వృక్షములునహా. సర్కారుపాటు రు 100—0—0 లు.

—శ్రీరామగిరి రామమూర్తి,
జిల్లాకోర్టువకీలు.

పెద్దాపురం డి॥ ము॥ కోర్టులో

O. S. No. 11 of 1945

పంయిడిపల్లి నారాయణమ్మ —వాది.
పోకపోల్యా సుబ్బరెడ్డి —ప్రతివాది.

యీ నెంబరు డిక్రీదాకి రాజబ్బాకొచ్చుటకు ప్రతివాది తా॥ కాంగ్రేసుల గ్రామములోని నె 1 రు పట్టాదాఖలా పంచకనానిపలక అని పేరుగల జమీందారీ ఇరాయితీ మెరక యం 1—0 ట్లున్నూ యీ కోర్టువారి యెదుట 13—6—1952 తేదిన వేలంవేయబడును. కావలసిన భోగట్టా వాదిప్లీడరు ఆఫీసులోను - కోర్టు డిప్యూటీనాజరు ఆఫీసులోను తెలుసుకోవచ్చును.

—చిలకమర్తి వరశి. సోదాయ్యలు, వాదిప్లీడరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో.

O. S. No. 14 of 1952.

పుచ్చ్యాల పిచ్చిరెడ్డివగైరాలు —వాది.
మంగళపూరు రామసుబ్బారెడ్డి —ప్రతివాది.

ప్రతివాదికి యీ నెంబరువ వాదులందరు పరువునష్టమునకుగాను రూ. 1500/- లు కోరి దావాచేసివున్నారు. మీరు కోటీసునిమిత్తము 16—4—1952 తేదికి వాయిదా. ఆదినం ఉ గం 10 గం॥కు కోర్టుకు హాజరై మీ అక్షేపణలు తెలుపుకోవలయును.

—పి. వి. కృష్ణయ్య - వాదివకీలు.


అదవాని డి॥ ము॥ కోర్టులో

O. S. No 147 of 1951.

కపటి రంగారెడ్డి ... —వాది.
కాటిక తిమ్మయ్య పోతివార్యులు భార్య బసమ్మ, మైనరు కుమారుడు బసరిజా, నిగోవాక బసమ్మ —ప్రతివాదులు.

ప్రతివాదులకు తెలియజేయడమేమనగా: వాదిమీరామైన రు 395—0—0 లకు ప్రామిసరినోటు బాకీకిగాను దావాచేసినాడు. 30—4—52 తేదికి వాయిదావున్నది. ఆ దినం మీరు హాజరుకాని యెడల Exparte విచారణ కాబడును.

—యన్. వరశింగరావు - వాదివకీలు.



విటా ✣ అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని
శ్వేతరక్తప్రదరము – ఋతుశూలలు – ఋతుబద్ధము – నడుమునొప్పి – నిస్సత్తువ మొదలగు గర్భాశయ వ్యాధులు పోగొట్టి బానిసత్వ చాలించును.
వెల సీసా రు 2—8—0
సి. ఆర్. గోపాల్ బ్రదర్స్ – ట్రంకురోడ్డు – నెల్లూరు